## ఆలేరు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ,అన్నదానం



**యాదాద్రి భువనగిరి,19,**

:యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలో ఆలేరు పట్టణానికి చెందిన కీర్తిశేషులు ఎర్రం విట లయ్య మొదటి వర్ధంతి సందర్భంగా సోమవారం ఆలేరు ప్రభుత్వాసుపత్రిలో ఆయన కుటుంబ సభ్యులందరూ కలిసి రోగులకు పండ్లపం పిణి,అన్న దాన కార్యక్రమం చెపట్టారు. ఈ కార్యక్రమంలో ఎర్రం స్వప్న భాస్కర్ దంపతులు, గుండా ఝాన్సీ రాణి సత్యనారాయణ దంపతులు మనుమడు మనోజ్ శ్రీరామ్, ఎర్రం రమా బాల చందర్ దంపతులుతదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో "ప్రత్యేక పూజలు"

### – నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ భక్తజనం





**సిద్దిపేట, మార్చి 19,**

యాదాద్రి భువనగిరి జిల్లాలో కాచారంలోని కైలాసపురం శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వర దేవాలయంలో మంగళవారం ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పూజా కార్యక్రమాలకు పలు ప్రాంతాల నుండి హాజరైన భక్తులకు సిద్దిపేట వాస్తవ్యులు మొరంశెట్టి శ్రీనివాస్ దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాలకు ముఖ్య అతిథిలుగా ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ 4 ఫౌండర్స్ వ్యవస్థాపకులు సామ శ్రీధర్, గౌరిశెట్టి శ్రీనివాస్, పంజాల వెంకన్న గౌడ్ లు పాల్గొన్నారు. గజ్వేల్ ప్రాంతానికి చెందిన జోగుని సత్యనారాయణ లక్ష్మీ దంపతులు, శ్వేతా ప్రవీణ్లు, సాంబ కన్నయ్య లక్ష్మీ దంపతులు, నంగునూరు ఆర్యవైశ్య కోశాధికారి పాత సురేష్ గుప్తా, దేవరపల్లి శివకుమార్, ముఖ ప్రభాకర్ గుప్తా దంపతులు, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు జయిన శ్రీనివాస్ దంపతులు, సిద్దిపేటకు చెందిన శ్రీనివాస్ , రవీందర్ మరియు ప్రముఖ పూజ స్టోర్ వ్యాపారి గ్రంథం శ్రీనివాస్ నాయుడు లతోపాటు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బాంచన్ నీ కాల్మొక్త దొర అన్నమట్టి మనుషులచే బంధుకులు లు పట్టించిన వీరనారి మల్లు స్వరాజ్యం

### –దూపటి వెంకటేష్

**యాదాద్రి భువనగిరి,19, మార్చి :**

యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలో మంగళవారం రోజున కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగాఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణా



ప్రాంతంలో వెట్టి చాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా తన 12 ఏళ్ల వయస్సు లోనే , దొరలు, జాగిర్దారు లపై,భూమి, భుక్తి కోసం ఎర్రజెండా నీడలో పోరాటం చేసిన ఉక్కు మహిళ మల్లు స్వరాజ్యం అని అన్నారు.ఆమె బ్రతికినంత కాలం ఎర్రజెండా బాటలో అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారని, స్త్రీ సమానత్వ హక్కులకొరకు, మద్యపాన నిషేధం కోసం అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. నేటి తరం రాజకీయ నాయకులలో స్వార్థం కోసం, పదవుల కొరకు పూటకో పార్టీ మారుస్తున్న పరిస్థితులలో,తను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండా బాటలో,నేటి యువతకు, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు జూకంటి పౌల్,నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, బొమ్మ కంటి లక్ష్మి నారాయణ, చౌడబోయిన యాదగిరి,కొండం సుధాకర్ రెడ్డి,తాడురు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు కమిషన్ ప్రక్షాళనకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం అభినందనీయం

### –డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు



**యాదాద్రిభువనగిరి,19,మార్చి:**

గత ప్రభుత్వంలో ఆర్టిఐ చట్టం నిర్వీర్యం అయ్యిందని దాని ప్రక్షాళనకు కట్టుబడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. ఆలేరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి, ప్రేమ సేవా సదనం డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా,ఆన్లైన్ విధానంలో ఆర్టిఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు.దేశ సమగ్రతను, దేశభక్తి,బహుళ జాతుల సంస్కృతులను,లౌకిక వాదం, సమానత్వం రక్షించబడాలంటే దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కులాలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలోని 16 కులాల కార్పొరేషన్ల ఏర్పాటుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయమన్నారు.ఈ ప్రభుత్వం దీర్ఘకాలిక నిర్ణయాలు అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నాయని,కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విజన్ ను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందన్నారు.కావున ప్రజలుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ఎక్కువ లోక్ సభ స్థానాలు గెలిచే బాధ్యత తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలోనే సమాచార హక్కు చట్టం,విద్యాహక్కు చట్టం, గృహహింస చట్టం,పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయన్నారు.ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు,ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాజంలో జరుగుతున్న అవినీతిని బయటకు తీసేందుకు ఆర్టిఐ కార్యకర్తలు నిత్యం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టిఐ చట్టం వచ్చిన తర్వాత సామాన్యుడు గౌరవం పెంచిందని, గతంలో అధికారులు సామాన్యులను పరిగణలోకి తీసుకునేవారు కాదని, ఆర్టిఐ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 150 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం అధికారులకు ఏర్పడిందన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లను కొద్ది రోజుల్లోనే నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఈ రోజు పేర్కొనడం హర్షనీయమన్నారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలు నిజం కావాలంటే ఆర్టిఐ చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు గుర్తించకపోవడం దారుణం అన్నారు. మేధావులు, ఉద్యోగులు, జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.ఓటు ద్వారానే మన దేశ అభివృద్ధి ఆధారపడి ఉందని, దీనిని దేశంలోని యువత ప్రతి ఇంట్లో తమ కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన కోరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆధ్వర్యంలో భువగిరి లోక్ సభ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, ఆయన అన్నారు.

సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. కొందరు కేంద్రంలో ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. దీనిని మేధావి వర్గం ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సమాచార వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్రమాధ కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

## జాతీయ పక్షి నెమలిని హతమార్చిన కేసులో ఇరువురి రిమాండ్





**జగిత్యాల మార్చ్ 19**

: జాతీయ పక్షి నెమలిని హతమార్చిన కేసులో మాల్యాల మండలం లక్ష్మీదేవి పల్లెకు చెందిన నలువాల సత్యనారాయణతో పాటు మల్యాలకు చెందిన జువ్వాడి రాజు అనే ఇరువురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు జగిత్యాల డిఎస్పి రఘు చందర్ తెలిపారు. సోమవారం సాయంత్రం దోమల కుంట శివారులో లైసెన్స్ లేకుండా తుపాకితో సంచరిస్తూ తుపాకితో నెమలిని కాల్చి చంపి దానిని తమ కారులో తీసుకొని వెళుతుండగా సమాచారం అందుకున్న జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ ఆదేశాల మేరకు మాల్యాల సిఐ పర్యవేక్షణలో పెగడపల్లి పోలీస్ సిబ్బంది నెమలిని వేటాడి చంపిన ఇరువురు వ్యక్తులను పట్టుకొని వారి నుండి చనిపోయిన ఒక నెమలితో పాటు 0.22 స్పోర్టింగ్ రైఫిల్ అని రాసి ఉన్న ఒక తుపాకీతోపాటు 34తూటాలు, తుపాకినందు ఒకటి కాల్చిన తూట, ఒక గొడ్డలి, హుందాయి కంపెనీకి చెందిన ఏపీ 15బిఎన్ 8093 అనే నెంబరు గల కారును స్వాధీనం చేసుకొని పెగడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసు లో పోలీసులు నిందితులను పట్టుకోవడం తోపాటు చాకచక్యంగా వ్యవహరించిన పెగడపల్లి పోలీస్ సిబ్బంది ని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఈ సందర్భంగా అభినందించారు.

## ఒకరికి ఒకరు ఆదుకోవాలి, సహకరించుకోవాలి

### –1983-84 పూర్వవిద్యార్థులు

**యాదాద్రి భువనగిరి, మార్చి 19** యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో 1983-84 వ సంవత్సరంలో 10వ తరగతి విద్యాభ్యాసం పూర్తి చేసిన బాల్య మిత్రుల ఆత్మీయ సమ్మేళనం 17-03-2024 ఆదివారం మేడ్చల్ -మల్కాజ్ గిరి జిల్లాలోని కీసర మండలం బోగారం గ్రామంలో గల ఉదయ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా మిత్రులందరూ తమ 40సంవత్సరాలక్రితం చిన్ననాటి



జ్ఞాపకాలను తలచుకొని ఒకరికి ఒకరు ఆనందాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. స్నేహితులు ఒకరికి ఒకరు వారి వారి అవసరాలను బట్టి సహాయ సహకారాలు అందించుకోవాలని, వారికీ ఇబ్బందులు ఉన్నపుడు ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదూనూరి మధుసూదన్ రెడ్డి, చింతకింది జనార్ధన్, బొట్ల పరమేశ్వర్, కామిటీకారి అశోక్, బానూరీ శేషగిరి రావు, గుంటుక శ్రీనివాస్ రెడ్డి, జూకంటి శంకర్, చిరిగె వెంకట శ్రీనివాస్,జూకంటి కుమార్, గోరంట్ల రమేశ్, బబ్బూరి శ్రీనివాస్,స్వర్గం జనార్ధన్, బానోతు నాను,మంచన మల్లేశం, రాచర్ల నర్సింహులు, పోల విఠల్, గుర్రం మల్లేశ్,తంభాల ఉపేందర్, లక్కాకుల శ్రీనివాస్, బొంతపల్లి మనోహర్,బండ రాజు, పసునూరి కాంతారావు, సముద్రాల శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**(గోదావరిఖని) మార్చి 19 :**గోదావరిఖని-: బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో మంగళవారం సాయంత్రం కాంప్ కార్యాలయంలో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువలు కప్పుకోని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...

గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి యొక్క ప్రజా పరిపాలన ఈ రాష్ట్రాన్ని అప్పులకు ఉపదేశి ఈ రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది మన అందరి కుటుంబాలు బాగుపడతాయి అని చెప్పి




ఉద్యోగం చేస్తున్న పార్టీతో పాటు ఉండాలి అని చెప్పి వారి కాంగ్రెస్ పార్టీతో కలిసి తెలంగాణ వచ్చినాక పరిస్థితుల్లో అందరు కూడా సహకరించి సహకరిస్తా అయిన ముఖ్యమంత్రి ఈరోజు నమ్ముకున్నది పార్టీ లేని గట్టిగా నిలబడి గెలిపించినటువంటి వారందరికీ మరి తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు కలిపి చరిత్ర ఉన్న రాష్ట్ర ప్రజలందరూ జరిగింది 100 రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమం ఇచ్చిన ఆరు గ్యారెంటీలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసే విధంగా బలమైన ప్రణాళికలను ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని ప్రణాళికతో ముందుకు అన్నారు. అందరి జీవితాలు బాగుపడే బంగారు కుటుంబాలయితాయని తెలంగాణ సాధించ మన ప్రాంతం ఇంకా అనేకమైన ఇండస్ట్రీలు వస్తాయను ఆశపడి మరి అష్ట కష్టాలు వారి పార్టీకి బలంగా నిలబడ్డ వారి యొక్క ప్రతి ఒక్కరి యొక్క కుటుంబాలు కేవలం కేసీఆర్ కుటుంబం బంగారు కుటుంబం తప్ప ఇతర కుటుంబాలు అన్ని కూడా పూర్తిగా నిర్వీర్యమైపోయి చీకటిమయాలు చేస్తూ ఈ ప్రాంతాన్ని బొందల గడ్డగా చేశారాని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు వీరంగం అదే రకమైన గౌరవం పార్టీలో అందరం కలిసి ప్రాంతానికి అభివృద్ధి చేయడానికి సంయుక్తులమై ముందుబోయే బాధ్యతలు తీసుకోవాల్సిందిగా వారి కోరుతూ మరి మీడియా మిత్రులకు మేము చేసినటువంటి ఒక మీ అందరి సహకారంతో కానీ రాష్ట్రంలో మన అందరి మీకందరికీ మా అందరి ఇష్టమైన నాయకులు శ్రీధర్ బాబు గారి సహకారంతో సహకారంతో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అంశాలను గుర్తు చేసుకుని ప్రతి ఒక్క అంశాన్ని నెరవేర్చ కార్యక్రమంలో భాగంగా ముందుగా 100 కోట్లు నిధులు మంజూరు చేయడంలో 150 కోట్ల అమృత సీఎం కొత్తదాన్ని కొత్త స్కీములు చరిత్రకు సంబంధించిన పది కోట్లు కూడా ప్రత్యేకంగా ఇవ్వడం జరిగింది కలిపి 34 కోట్ల రూపాయలు ఇచ్చిన విషయం కూడా మీ గర్వంగా తెలియజేస్తా ఉన్నాం. ఈ 100 రోజుల్లో ఇదే కాకుండా లిఫ్ట్ కి సంబంధించి ఆగిపోయి డబ్బు లేక కాంట్రాక్టర్ పారిపోతే మేము ఆరోజు పాదయాత్ర వేసి పోరాటం చేసినప్పుడు విక్రమార్క గారు పాదయాత్ర ద్వారా అన్ని ప్రాంతాలు ప్రజల 10కోట్లు మంజూరు చేయడం జరిగింది నెల రోజుల్లో నీళ్లు తీసుకువచ్చే కార్యక్రమం పూర్తి చేస్తామని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో.. చెరుకు బుచ్చిరెడ్డి, మోహిద్, సన్నీ, కాంపెల్లి సతీష్, బెల్లంకొండ రవీందర్ రావు, గుంపుల ఓదెలు, హమీద్, కొలిపాక వీరస్వామి, కుల్ల వెంకటేశ్వర్లు, బిక్కినేని నరసింగరావు, రాచకొండ కోటేశ్వర్లు, మహంకాళి అంజయ్య, దాసరి ఎల్లయ్య, ముజాహిద్, మల్లేష్, తిరుపతి, యుగంధర్, పులి మహేష్ తదితరులు ఉన్నారు.

## ఆకస్మికంగా కురిసిన వడగళ్ల వానలకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి

**సిద్దిపేట, మార్చి 19, :**సిద్దిపేట జిల్లాలో ఆకస్మికంగా కురిసిన వడగళ్ల వాన వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం సిద్దిపేట పట్టణంలో అకస్మాత్తుగా వడగండ్లతో కూడిన భారీ వర్షం పడడంతో వృక్షాలు పడిపోయి, విద్యుత్ స్తంభాల వైర్లు తెగిపోయి విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయిందని జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత శాఖల జిల్లా అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ సరఫరాను కూడా త్వరగా పునరుద్ధరించాలని, పడిపోయిన చెట్లను తొలగించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు మంత్రివర్యులు ప్రకటనలో తెలిపారు.

